
వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం 15 జూలై 2026

# గ్రంధాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురవారెడ్డి



శ్రీకాళహస్తి(వాయిస్ టుడే) జూలై 14. తోట్టంబేడు శాఖ గ్రంధాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురవారెడ్డి తొట్టంబేడు శాఖా గ్రంధాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించి రీడర్స్ కాంపిటేటివ్ విద్యార్థులు ఏ ఏ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి అనే విషయాలను గ్రంథాలయ అధికారి ద్వారా తెలుసుకొని అనంతరం నూతనంగా తొట్టంబేడు శాఖా గ్రంధాలయానికి 28 లక్షల రూపాయల నిధులతో నూతన భవనం పూర్తయిన సందర్భంగా దాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి అంతరం చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు అభివృద్ధి లక్ష్యంగా పనిచేసేటటువంటి కూటమీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గౌరవ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సారధ్యంలో పనిచేస్తుంది దానికి నిదర్శనం తొట్టంబేడు శాఖ గ్రంధాలయంలో 5500 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి వాటిని పాఠకులు విద్యార్థులు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు తొట్టంబేడులో గ్రంథాలయ భవనం పూర్తిగా పాడై ఉంది దాని స్థానంలో 28 లక్షల రూపాయలతో నూతన భవనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగింది మరి కొద్ది రోజుల్లో మంచి ముహూర్తం చూసుకొని ముఖ్యమంత్రి దృష్టికి విద్యా శాఖ మంత్రి దృష్టికి స్థానిక శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకువెళ్లి దాన్ని ప్రారంభించి ప్రజలకు పాఠకులకు కాంపిటేటివ్ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు అదేవిధంగా గ్రంధాలయాన్ని సరస్వతి దేవి నిలయాలనే విధంగా అభివృద్ధి చేయాల లక్ష్యముతో మరి ప్రజలకు విద్యార్థులకు జ్ఞానాన్ని సమపాధించే విజ్ఞాన భాండాగారాలగా విరాజిల్లుతున్నటువంటి గ్రంథాలయాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా ఉన్నామన్నారు ఈరోజు ఉమ్మడి జిల్లాలో జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని నూతన భవనం మూడు కోట్ల 10 లక్షలతో నిర్మాణంలో ఉంది కొద్ది నెలల్లో పూర్తి చేస్తాం వరదయ్యపాలెం లో గ్రంథాలయాన్ని 28 లక్షలతో ప్రారంభించాం అది కూడా కొద్ది రోజుల్లో పూర్తవుతోంది మిగతా ఎక్కడన్నా రిపేర్లు ఉన్న ముత్యాల రెడ్డి పల్లి వడమాల పేట ఏర్పేడు యాదమరి చంద్రగిరి తదితర భవనాల మరమ్మత్తులు కూడా ఎస్టిమేట్స్ సిద్ధం చేయమని ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించడం జరిగిందని చైర్మన్ అన్నారు ఈ ఆధునిక యుగములో డిజిటలైజేషన్ గ్రంథాలయాల లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యామంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఉమ్మడి జిల్లాలో తిరుపతి మదనపల్లి పలమనేరు డిజిటల్ గ్రంథాలయాలు మార్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది అనుమతులు కూడా వాటికి రావడం జరిగింది అదేవిధంగా సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా శ్రీకాళహస్తి ప్రథమ శ్రేణి గ్రంధాలయం సత్యవేడు గ్రంథాలయాన్ని డిజిటలైజేషన్ చేసే విధంగా ప్రణాళికల రూపకల్పన చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడం జరిగిందని చైర్మన్ అన్నారు ఈరోజు నిరంతరం కూడా గ్రంథాలయ అభివృద్ధి కోసం పనిచేస్తున్నటువంటి ప్రభుత్వంలో నేను చైర్మన్గా బాధ్యతలు స్వీకరించి ఆరు నెలల కాలములో సుమారు ఉమ్మడి జిల్లాలో 45 గ్రంథాలయాల వరకు సందర్శించి రికార్డులను పరిశీలించి రీడర్స్ కాంపిటేటివ్ విద్యార్థులు తో ప్రత్యేకంగా సమావేశమై వారి ద్వారా గ్రంథాలయాలు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయో తెలుసుకుంటూ వారికి కావలసినటువంటి విషయాల్ని వారి ద్వారా తెలుసుకొని ప్రభుత్వానికి ప్రణాళికలు పంపి వాటి అమలకు కృషి చేస్తూ ఉన్నాం అని అన్నారు అధికారులతోనూ రెండుసార్లు రివ్యూ సమావేశాలు ఏర్పాటు చేసి వారి ద్వారా గ్రంథాలయాల అభివృద్ధి జరగాలనే లక్ష్యంతో పని చేస్తా ఉన్నామన్నారు అదేవిధంగా కాంపిటేటివ్ విద్యార్థులకు 10 లక్షలతో పుస్తకాల కొనుగోలు చేసే విధంగా అనుమతులు ప్రభుత్వం ద్వారా తీసుకోవడం జరిగింది మరో 10 లక్షలు రూపాయలతో పుస్తకాలు కొనుగోలు చేసే విధంగా అనుమతులకు ప్రభుత్వానికి పంపడం జరిగింది అనే విషయాన్ని తెలియపరుస్తున్నామన్నారు నిరంతరం కూడా కూటమీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గౌరవ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సారధ్యంలో గ్రంథాలయాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు పాఠకులకు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆలోచనతో డిజిటలైజేషన్ లైబ్రరీలు మార్చాలని లక్ష్యముతో పనిచేసే ప్రభుత్వం ఈరోజు రాష్ట్రంలో ఉంది అనే విషయాన్ని ప్రజలందరికీ తెలియపరుస్తున్నామని చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి అన్నారు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని తమ మేధాశక్తిని పెంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా విద్యార్థులు విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం వైపు మొగ్గు చూపే విధంగా కృషి చేయాలని చైర్మన్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు గ్రంధాల అధికారి హరికృష్ణ పాల్గొన్నారు.



## ఘనంగా గాయం ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, జులై 14.(వాయిస్ టుడే) : మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మిర్యాలగూడ మండలం యాద్గారిపల్లి సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి అనంతరం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్ధ ప్రజా నాయకుడిగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఉపేందర్ రెడ్డి సేవా నిరతి పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు కంచుగంట్ల లింగయ్య యాదవ్, చెరుకూరి కోటేశ్వరరావు( కోటి), నర్సిరెడ్డి, కృష్ణ, సురేష్,గోపి, సతీష్ తదితరులున్నారు.



## ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించిన న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. భాస్కర్ రెడ్డి

ఝరాసంగం జూలై 14 (వాయిస్ టుడే) : న్యాల్కల్ మండలంలోని గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.కె. భాస్కర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు, బీఎల్ఏలతో కలిసి ఇంటింటికీ జరుగుతున్న ఓటరు వివరాల ధృవీకరణ ప్రక్రియను ఆయన సమీక్షించారు..ఈ సందర్భంగా కె. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటరు వివరాలను సరిచూసుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకోవాలని సూచించారు. ప్రజలందరూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును భద్రపరచుకోవాలని పిలుపునిచ్చారు..ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడంలో బీఎల్వోల సేవలు ఎంతో కీలకమని పేర్కొంటూ వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎండీ గౌసుద్దీన్, మైనారిటీ నాయకులు ఎండీ రఫీద్దీన్, ప్యాక్స్ చైర్మన్ సిద్ధిలింగయ్య స్వామి, వైస్ చైర్మన్ దత్తారెడ్డి, గ్రామ సర్పంచ్ విజయ వైజ్యనాథ్, బీఎల్వోలు లక్ష్మీ, అంబాజీ రావు, ఎన్నికల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏటి కాలువ పునరుద్ధరణ పనులకుకు శ్రీకారం

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాలతో ఇరిగేషన్ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన**

**సర్పంచ్ పిల్లల సందీప్ హర్షం వ్యక్తం**

వేములపల్లి జూలై 14(వాయిస్ టుడే): పల్లె ప్రగతి--సింగిడి కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు వేములపల్లి మండలంలోని ఆమనగల్, లక్ష్మీదేవిగూడెం, రావులపెంట గ్రామాల రైతుల సాగునీటి సమస్యల పరిష్కారం కోసం ఏటి కాలువ పునరుద్ధరణ పనులకు అధికారులు చర్యలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు ఆయా గ్రామాలను సందర్శించి కాలువ పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చేపట్టాల్సిన పునరుద్ధరణ పనులపై అంచనా వేసి, త్వరలో పనులు ప్రారంభించేలా నివేదిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.కాలువ పునరుద్ధరణ పూర్తయితే సాగునీటి సరఫరా మెరుగుపడి మూడు గ్రామాల రైతులకు గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమనగల్ గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్ మాట్లాడుతూ, గ్రామాల సాగునీటి సమస్యపై వెంటనే స్పందించి ఇరిగేషన్ అధికారులను పంపించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టేలా ఆదేశించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి గ్రామ ప్రజలు, రైతుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఆయన కొనియాడారు.



## ఈనెల 16న సర్ పైన అవగాహన సదస్సు

మిర్యాలగూడ జులై 14(వాయిస్ టుడే ): స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్ సర్ పైన ఉన్న అనుమానాలు అపోహలు నివృత్తి చేయడం కోసం ఈ నెల 16న స్థానిక మిర్యాలగూడలోని గ్రంథాలయంలో ఉదయం 10గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రెసివ్ ఫోరం, జన విజ్ఞాన వేదిక, మరో గ్రంథాల ఉద్యమం నాయకులు డాక్టర్ రాజు,డా. మువ్వా రామారావు,కస్తూరి ప్రభాకర్, కందుకూరి సుదర్శన్ లు తెలిపారు. మంగళవారం మిర్యాలగూడలోని గ్రంథాలయం వద్ద సెమినార్ కు సంబంధించిన పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సర్ ఓటర్ ఫారాలు నింపడం పైన ప్రజల్లో అనేక అనుమానాలు నెలకొన్నాయని వాటికి సంబంధించిన అనేక అంశాలను నివృత్తి చేయడం కోసం తెలంగాణ గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ రియాజ్,సామాజిక విశ్లేషకులు విద్యావేత్త రమేష్ పట్నాయక్, లతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాలు విద్యావంతులు మేధావులు రాజకీయ పార్టీలు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్యాంసుందర్, సహాయ అధికారి సుధాకర్, జే వి వి నాయకులు కొండల్ రెడ్డి,రీడర్స్ సిహెచ్ రమేష్, సునీల్, క్రాంతి, లవన్, సందీప్, రాంబాబు, వెంకటేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు



## మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

భద్రాద్రి: చంద్రుగొండ మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తిప్పనపల్లి గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ సర్వే పనుల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సుమారు 15 ఎకరాల మేర సర్వే చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన సర్వేను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, క్రీడలకు అవసరమైన ప్రోత్సాహం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్టీఏ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

**అధిక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను నిలిపే ప్రయత్నంలో ఘటన**



ఖమ్మం: విధి నిర్వహణలో భాగంగా తెల్లవారుజామున ఇసుక ట్రాక్టర్‌ను పక్కకు నిలిపేందుకు యత్నిస్తున్న రవాణా శాఖ కానిస్టేబుల్‌కు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. రవాణా శాఖ అధికారులు తెలిపిన ప్రకారం.. ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి రవాణా శాఖ అధికారి జొన్నలగడ్డ నాగశ్రీనివాసరావు మంగళవారం తెల్లవారుజామున ఖమ్మం నగరంలోని మౌంట్‌ఫోర్ట్ పాఠశాల సమీపంలో వాహన తనిఖీలు(ఎన్‌ఫోర్స్‌మెంట్) చేపడుతున్నారు. తన వెంట ఉన్న ఆర్టీఏ కానిస్టేబుల్ సనగాల అశోక్‌కుమార్ ఉదయం 5:20 గంటల సమయంలో అధిక లోడుతో ప్రయాణిస్తున్న ఓ ఇసుక ట్రాక్టర్‌ను ఆపారు. డ్రైవర్‌తోపాటు తాను వాహనం ఎక్కి డివైడర్ నుంచి యూటర్న్ తీసుకొని రోడ్డు కిందకు వాహనాన్ని దింపే ప్రయత్నం చేస్తుండగా కూరగాయల లోడుతో వెళ్తున్న వ్యాను ట్రాక్టరును వెనక నుంచి అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. రోడ్డుపై ఎగిరిపడి తీవ్ర గాయాలపాలైన కానిస్టేబుల్‌ను, ఇన్‌ఛార్జి డీటీఓ శ్రీనివాసరావు ఖమ్మం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ కిమ్స్‌కు తీసుకెళ్లారు. అక్కడ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి హైదరాబాద్‌లో కానిస్టేబుల్‌ను పరామర్శించారు. అశోక్‌కుమార్‌కు ఛాతి కింద పక్కటెములు విరిగిపోయాయని, చేతులతో పాటు పలుచోట్ల తీవ్ర గాయాలయ్యాయని, ప్రస్తుతానికి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారని ఇన్‌ఛార్జి డీటీఓ శ్రీనివాసరావు తెలిపారు. ఘటనకు కారణమైన సూర్యాపేట జిల్లా మఠంపల్లికి చెందిన వ్యాను డ్రైవర్ ఎర్రమల్లెల నర్సింహాపై ఖమ్మం మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

## రైల్వే స్టేషన్‌ను సందర్శించిన డీఆర్ఎం

కారేపల్లి: ఖమ్మం జిల్లాలోని కారేపల్లి రైల్వే స్టేషన్‌ను డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) గోపాలకృష్ణ సందర్శించారు. అక్కడ జరుగుతున్న రైల్వే రెండో లైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు అందుతున్న సేవలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో రద్దైన రైళ్లను పునరుద్ధరించాలని గ్రామస్థులు ఈ సందర్భంగా ఆయనను కోరారు.



Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**